పత్రికాప్రకటన | కాకినాడ, జూన్ 11, 2019.

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యాబోధన ఉపాధ్యాయులు చేయాలని,అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లాకలక్టర్ డి.మురళీధర్ రెడ్డి డిఇఓకు సూచించారు.

మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో విద్యాశాఖ మరియు సంక్షేమ శాఖల అధికారులతో కలక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12వ తేద నుండి 19 వ తేదీ వరకు బడి పిలుస్తోంది విద్యా వారోత్సవాలను ప్రతీ నియోజకవర్గంలోని పాఠశాలల్లో ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలకు రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించి నిర్వహించాలని కలక్టరు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధుల ఫొటోలు, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలను పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని, తద్వారా ఆయా విద్యార్ధులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పట్టణాలలో చదువుతున్న విద్యార్ధులకు విహార యాత్రలు ఏర్పాటు చేసి వ్యవసాయం, పశుసంవర్ధకం, పరిశుభ్రత, పారిశుధ్యం అంశాలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్ధుల హాజరు విషయంలో తగు చర్యలు చేపట్టాలని కలక్టర్ డిఇఓకు ఆదేశించారు. ఉపాధ్యాయులు బోధనా విషయాలలో వెనుకబడి ఉన్నారని, విద్యాబోధన విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఇందుకు తగు చర్యలు చేపట్టాలని డిఇఓకు సూచించారు. ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులపై వారికి ఆన్ లైన్ లో పరీక్షలు నిర్వహించి, వారికి ఆయా సబ్జెక్ట్ లలో వారి పరిజ్ఞానాన్ని తెల్సుకోవాలని, ఒక వేళ ఉత్తీర్ణులు కాకపోతే వారికి శిక్షణ నిర్వహించి, బోధనా సామర్ధ్యాలను మెరుగుపర్చేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో వివిధ ఉపాధ్యాయ యూనియన్ల నాయకులతో చర్చించడానికి సమావేశం నిర్వహించాలని కలక్టర్ సూచించారు. పాఠశాలల్లో 15 రోజులకొకసారి తనిఖీలు నిర్వహించి, విద్యార్ధుల విద్యా ప్రమాణాలు పరిశీలించాలని కలక్టర్ చెప్పారు. ప్రభుత్వం ప్రతీ శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించిందని, ఆ రోజున జాతీయ స్థాయి అంశాలు, వ్యక్తిగత పరిశుభ్రత, కిశోర్ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏజెన్సీ పాఠశాలల్లో విద్యార్ధులకు వైద్య ఆరోగ్య పరీక్షల నిర్వహణ, శానిటేషన్, శనివారం సిలబస్ ప్రకారం ప్రాక్టీస్ చేయించాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి జ్ఞాన భూమి పై విద్యార్ధులకు చెల్లిస్తున్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు సంబంధించి ఆయా కళాశాలల వివరాలను జ్ఞాన భూమిలో రిజిస్టర్ చేసి, ఆ వివరాలను జె.ఎన్.టి.యు., ఆది కవినన్నయ్య యూనివర్శిటీలకు సమర్పించాలన్నారు. విద్యార్ధుల అడ్మిషన్ సమయంలో వారి వివరాలు జ్ఞానభూమిలో నమోదు చేయడం ద్వారా స్కాలర్ షిప్పుకు సంబంధించి డేటాను అప్ లోడ్ చేయాలన్నారు. రెండు యూనివర్శిటీలకు సంబంధించిన రిజిస్ట్రార్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడి .యం.ఎస్.శోభారాణిని కలక్టరు అదేశించారు. జిల్లాలో గల 253 కళాశాలలు జ్ఞాన భూమిలో రిజిస్టర్ అవ్వాలని ఇందుకు అవసరమైన చర్యలు ఆయా కళాశాలల యాజమాన్యాలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఇఓ ఎస్.అబ్రహం, ఎస్.ఎస్.ఏ., పిఓ వి.విజయభాస్కర్, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఉమహేశ్వరరావు, వయోజన విద్యాశాఖ డిడి సూర్యనారాయణ, మైనారిటీస్, బి.సి.వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు .

( సమాచార శాఖ చే జారీ)